ఎమ్మెల్సీ రవీందర్‌రావును సత్కరిస్తున్న జిల్లా రేషన్ డీలర్లు

రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 26 : ప్రభుత్వం వెంటనే రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని జిల్లా రేషన్ డీలర్ల సంఘం నాయకులు రామచందర్, నారాయణ కోరారు. ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు ఇటీవల శాసన మండలిలో రేషన్‌డీలర్ల సమస్యలపై చర్చించినందుకు గురువారం ఆయనను పట్టణంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్లు మాట్లాడుతూ.. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని పలుమార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని, వెంటనే తమ సమస్యలను పరిష్కరించేలా డిమాండ్ చేశారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలు

దంతాలపల్లి, డిసెంబర్ 26 : రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలైన ఘటన మండల కేంద్రంలో గురువారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. ఎల్లంపేట స్టేజీతండాకు చెందిన అజ్మీరా బీకు దంతాలపల్లి మండల కేంద్రంలో భిక్షాటన చేస్తుండగా, అంబేద్కర్ సెంటర్‌లో ట్రాక్టర్ ఢీ కొట్టింది. తీవ్ర గాయాలు కావడంతో ఆయను 108లో స్థానిక దవాఖానకు తరలించారు.

పినిరెడ్డి గూడెంలో మనుస్మృతి ప్రతులను దహనం చేస్తున్న రెడ్‌స్టార్ యూత్ సభ్యులు

మనుస్మృతి ప్రతుల దహనం

గార్ల : మండలంలోని పినిరెడ్డిగూడెంలో రెడ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో మనుస్మృతి ప్రతులను గురువారం దహనం చేశారు. ఈ సందర్భంగా యూత్ సీనియర్ నాయకులు మందుల ఉపేందర్, వంగూరి కొండయ్య మాట్లాడుతూ.. బహిరంగ ప్రదేశాల్లో అగ్రవర్ణాలతో సమానంగా దళితులను వినియోగించుకునేలా ఉండాలని అప్పటి బాంబే లెజిస్లేటివ్ కౌన్సిల్ 1923లో తీర్మానం చేసిందన్నారు. కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు శ్రీను, సీహెచ్ కొండయ్య, ప్రణయ్, నరేశ్, నాగమణి, స్వరూప, మంజుల పాల్గొన్నారు.

మీ సేవ పేరుతో నకిలీ వెబ్‌సైట్

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 26 : మీ సేవ పేరుతో ఓ నకిలీ వెబ్‌సైట్‌ను కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు ప్రారంభించారని మీ సేవ జిల్లా మేనేజర్ ప్రశాంత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొత్త కేంద్రాల కేటాయింపు కోసం డిపాజిట్లు సేకరిస్తామని, దయచేసి నకిలీ వెబ్‌సైట్ నుంచి లాగిన్ చేయొద్దని, వారికి ఎలాంటి మొత్తాన్ని చెల్లించొద్దని, వెబ్‌సైట్ మూసివేసే ప్రయత్నం జరుగుతున్నదని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.

క్వారీ గుంతలో పడి యువకుడు మృతి..

తొర్రూరు, డిసెంబర్26 : క్వారి గుంతలో పడి యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని అమ్మాపురం గ్రామంలో గురువారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కడెం హరీశ్(17) గ్రామానికి సమీపంలో ఉన్న క్వారి గుంతలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. విషయం తెలిసిన పోలీసులు అతడి ఆచూకీ కోసం గజ ఈతగాళ్లతో వెతికించినా ఫలితం లేకుండాపోయింది. రెస్క్యూ టీం సహాయంతో వెతికిస్తామని పోలీసులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎలక్ట్రిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్ర: 8109994456.

NT-326623

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565



సమగ్ర శిక్షా ఉద్యోగులు సంఘీభావం తెలియజేస్తున్న మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్

బతుకమ్మ ఆడుతూ నిరసన వ్యక్తం చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

కుంటుపడుతున్న విద్యా వ్యవస్థ

- ప్రజాపాలనలో కొనసాగుతున్న ధర్నాలు
- మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్
- సమగ్ర శిక్షా ఉద్యోగులకు సంఘీభావం

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 26 : తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థ మొత్తం కుంటుపడుతున్నదని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. గురువారం మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మార్వో సెంటర్‌లో సమగ్ర శిక్షా ఉద్యోగులు చేస్తున్న దీక్షకు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. మాది ప్రజాపాలన అని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎక్కడ చూసినా ఉద్యోగులు, రైతులు, కార్మికులు ధర్నాలే కనిపిస్తున్నాయన్నారు. రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు సమగ్ర శిక్షా ఉద్యోగుల ధర్నాలో పాల్గొని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మీ సమస్యను ఏడు నిమిషాల్లో పరిష్కరిస్తానని హామీ ఇచ్చి, సంవత్సరం గడిచినా పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో 19వేలకు పైగా ఉద్యోగులు అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన పని చేస్తున్నారని వారందరినీ రెగ్యులర్ చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ ఫరీద్, వెంకన్న, మహాంకాళి వీరన్న, ఎస్ఎస్ఏ ఉద్యోగులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఆడుతూ నిరసన

మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మార్వో సెంటర్‌లో గురువారం సమగ్ర శిక్షా ఉద్యోగులు బతుకమ్మ ఆడుతూ నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాల్లో బతుకమ్మ పండుగ ప్రధానమైదని, ఆ గౌరమ్మ తల్లి సీఎం రేవంత్‌రెడ్డి మనసు కరిగించి తమకు న్యాయం చేసేలా చూడాలని కోరుకున్నారు. ఇప్పటికైనా తమ సమస్యలను సీఎం పరిష్కరించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభావతి, విమల, మంజుల, సుకన్య, వీరన్న, ఖాదర్, స్వాతి పాల్గొన్నారు.

డిటెన్షన్ విధానాన్ని విరమించుకోవాలి

ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు వీపీ సాను

కురవి: రాష్ట్ర స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు వీపీ సాను

కురవి, డిసెంబర్ 26 : కేంద్ర ప్రభుత్వం నూతన విద్యావిధానం పేరుతో తీసుకురానున్న డిటెన్షన్ విధానం వల్ల డ్రాపౌట్స్ పెరుగుతారని, పేద పిల్లలు, ప్రభుత్వ పాఠశాలలే నష్టపోతాయని, ఈ నిర్ణయాన్ని విరమించు కోవాలని ఎస్ఎఫ్ఐ ఆలిండియా అధ్యక్షుడు వీపీ సాను కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కురవిలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ అధ్యక్షతన గురువారం జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చిన 63 సంవత్సరాల తర్వాత 2009లో విద్యాహక్కు చట్టం తెచ్చారని, అందులో 8వ తరగతి వరకు (ప్రాథమిక విద్య) ఫెయిల్ చేయొద్దనే నిబంధన సెక్షన్ 16లో ఉందన్నారు. డిటెన్షన్ విధానం కోసం విద్యాహక్కు చట్టాన్ని కూడా మార్పు చేసి, ప్రైవేట్, కార్పొరేట్ వర్గాలకు చదువు అమ్ముకోనేలా కేంద్రం యోచిస్తుందన్నారు. దేశంలో అక్షరాస్యత 74.04 శాతం వుందని, డిటెన్షన్ నిర్ణయం వల్ల డ్రాపౌట్స్ పెరుగుతారన్నారు. నాన్ డిటెన్షన్ కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టీ నాగరాజు మాట్లాడుతూ.. రాష్ట్ర విద్యారంగానికి తక్షణమే మంత్రిని నియమించాలన్నారు. ఫుడ్ పాయిజన్ ఘటనలు, గురుకులాల్లో అనేక సమస్యలు బయటకు వచ్చినా ప్రభుత్వం వాటిని పెడ చెవిన పెడుతుందని విమర్శించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్, జిల్లా కన్వీనర్ పట్ల మధు, జిల్లా కో కన్వీనర్లు సూర్య ప్రకాశ్, గంధసిరి జ్యోతి బసు, నాయకులు సింహాద్రి, గుండ్ల రాకేశ్, మురళి, మౌలానా, మహేశ్, వినయ్ పాల్గొన్నారు.

లంబాడాలకు మంత్రి పదవి ఇవ్వాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 26 : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వెంటనే లంబాడీలకు మంత్రి పదవిని కేటాయించాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసూనాయక్ డిమాండ్ చేశారు. జనవరి 5న నిర్వహించనున్న మహాసభ పోస్టర్‌ను గురువారం ఆయన పట్టణంలో ఆవిష్కరించి మాట్లాడారు. గిరిజన లంబాడాల ఓట్లతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ప్రభుత్వంలో మాత్రం సముచిత స్థానం కల్పించలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లంబాడాల మాతృ భాష బోర్‌బోలీస్ గుర్తించి అమలు చేయాలన్నారు. గిరిజన లంబాడాల సమస్యల పరిష్కారం కోసం జనవరి 5న జిల్లా కేంద్రంలో మహాసభను నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరూ హాజరై సభను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బోడ రమేశ్‌నాయక్, భూక్యా శ్రీనునాయక్, హథీరాంనాయక్, రాజేందర్, మునేశ్, రాంబాబు , తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న లంబాడా హక్కుల పోరాట సమితి నాయకులు

రోడ్డు వెడల్పు తగ్గించాలని

మహిళల నిరసన

కేసముద్రం, డిసెంబర్ 26 : 60 ఫీట్ల వెడల్పుతోనే రోడ్డు నిర్మించాలని కోరుతూ కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన మహిళలు ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఆర్‌అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో రూ.25కోట్లతో మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నుంచి కేసముద్రం విలేజ్‌లోని దర్గా వరకు 80ఫీట్ల రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు సంబంధిత శాఖ అధికారులు గురువారం ప్రస్తుతం ఉన్న రోడ్డుకు మధ్య భాగం నుంచి ఇరువైపులా 40 ఫీట్ల వెడల్పు చొప్పున మార్కింగ్ చేపట్టారు. దీంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇండ్లలో కొంత భాగాన్ని తొలగించాల్సి వస్తున్నది. ఇది గమనించిన స్థానిక మహిళలు స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. 80ఫీట్లకు బదులు 60 ఫీట్ల వెడల్పుతో రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. లక్షలతో ఇండ్లు నిర్మించుకుంటే రోడ్డు వెడల్పు పేరుతో కూలగొట్టడం సరైంది కాదన్నారు. 80 ఫీట్ల వెడల్పుతో నిర్మిస్తే కొంతమంది తమ ఇండ్లు పూర్తిగా కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తొర్రూరు, వరంగల్ ప్రధాన రహదారిపై ధర్నా చేయడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మహిళలతో మాట్లాడారు. ఏదైనా సమస్య ఉంటే కలెక్టర్ దృష్టికి తీసుకవెళ్లి పరిష్కరించుకోవాలని సూచించడంతో నిరసనను విరమించి వెళ్లిపోయారు.

కేసముద్రంలో స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆందోళన చేస్తున్న మహిళలు

అడుగుకో గుంత.. ప్రయాణం నరకం

- ప్రమాదాల బారినపడుతున్న వాహనదారులు
- కన్నెత్తి చూడని అధికారులు, నాయకులు

మరిపెడ, డిసెంబర్ 26 : వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే వరంగల్, ఖమ్మం రాష్ట్ర రాహదారి-563పై గుంతలు ఏర్పడి ప్రయాణికులకు నరకం చూపిస్తున్నది. మండలంలోని ఎల్లంపేట స్టేజీ నుంచి మండల కేంద్రం వరకు అధ్వానంగా మారింది. అడుగుకో గుంత, గజానికో గొయ్యి మాదిరిగా రోడ్డు పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నది. ప్రయాణానికి నరకయాతన పడుతున్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సమీపంలో రోడ్డుపై గుంతలు ఎక్కువగా ఉండడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల ధాన్యంతో వస్తున్న లారీ, బొలేరో వాహనంతోపాటు ద్విచక్రవాహనాలు ప్రమాదానికి గురయ్యాయి. ఈ రహదారిపై ఎక్కువగా గ్రానైట్ లారీలు వెళ్తుండడంతో రోడ్డు దెబ్బతిని గుంతలు ఏర్పడ్డాయి. రాత్రి వేళల్లో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల ప్రమాదాలు జరిగి చాలామంది గాయలపాలయ్యారు. పలుపురు మృత్యువాత పడిన ఘటనలూ ఉన్నాయి. ప్రతి రోజూ అధికారులు, నాయకులు ఈ రహదారిపై ప్రయాణిస్తున్నా మరమ్మతుకు నోచుకోకపోవడం శోచనీయం. అధికారులు, నాయకులు స్పందించి ఈ రహదారికి మరమ్మతు చేయించాలని వాహనదారులు కోరుతున్నారు.

రాష్ట్ర రహదారిపై ఏర్పడిన గుంత

బెల్ట్ షాపులను రద్దు చేయాలని ధర్నా చేస్తున్న ఎన్డీ నాయకులు, మహిళలు

బెల్ట్ షాపులను రద్దు చేయాలి

బయ్యారం, డిసెంబర్ 26 : రాష్ట్రంలో బెల్ట్‌షాపులను రద్దు చేయాలని సీపీఐ ఎంల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి మోకాళ్ల మురళీకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని కంబాలపల్లి గ్రామంలో బెల్ట్ షాపులను రద్దు చేయాలని కోరుతూ స్థానిక మహిళలతో కలిసి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బెల్ట్‌షాపులు ఇష్టారాజ్యంగా వెలుస్తున్నాయని, కొందరు మద్యం వ్యాపారులు బెల్ట్‌షాపులు అడ్డంపెట్టుకొని అడ్డగోలుగా దోచుకుంటున్నారని అన్నారు. క్వార్టర్, బీరుపై ఎమ్మార్పీ కంటే అదనంగా రూ.20 నుంచి రూ.30 వసూలు చేస్తున్నారని, వీటిని బెల్టు షాపుల్లో మరో రూ.20 పెంచి వసూలు చేయడం వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. కానీ, ఎక్సైజ్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే బెల్ట్ షాపులు రద్దు చేయాలని, లేనిపక్షంలో మద్యం అధిక ధరలను నియంత్రించాలన్నారు. దోపిడీని అరికట్టకపోతే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేకపోతుల నాగేశ్వర రావు, బానోత్ నర్సింహా, గంగారపు భిక్షపతి, చింతా కృష్ణ, చంద్రయ్య, భూక్యా రాము, కుక్కమూడి జనార్దన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తోడేళ్లగూడెంలో కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యం ఆరబోస్తున్న రైతులు

అకాల వర్షంతో అన్నదాతల అవస్థలు

డోర్నకల్, డిసెంబర్ 26 : అకాల వర్షాలతో అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. చిరుజల్లులు పడడంతో డోర్నకల్ మండలంలోని రైతులు ఆందోళన చెందుతున్నారు. డోర్నకల్, వెన్నారం, తోడేళ్లగూడెం, బంజర, చిల్కోడు, పెరుమాండ్ల సంకీస, గొల్లచర్ల కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తేమ శాతం రాకపోవడంతో ఆరబెట్టుకునేందుకు రైతులు ఇబ్బందిపడుతున్నారు. అదేవిధంగా కాంటాలు వేసిన ధాన్యం బస్తాలను త్వరగా తరలించాలని కోరుతున్నారు.

ధాన్యాన్ని వెంటనే తరలించాలి..

తొర్రూరు, డిసెంబర్ 26 : కొనుగోలు కేంద్రాల్లో కాంటా వేసిన, నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని ఏఐకేఎస్ అనుబంధం తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని చింతలపల్లి, ఖానాపురం గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 3 నెలలవుతున్నా ఇంకా కొనుగోళ్లు పూర్తి కాలేదన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

మరిపెడ, డిసెంబర్ 26 : పురపాలక సంఘం పరిధిలోని మైనార్టీ కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి దొంతు సోమన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సీపీఎం బృందం మైనార్టీ కాలనీలో ఇంటింటి సర్వే నిర్వహించింది. అనంతరం వారు మాట్లాడుతూ.. మైనార్టీ కాలనీకి 15 రోజులుగా తాగునీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు.ఇవ్వాలని, పేదలు కట్టుకున్న ఇండ్లకు ఇంటి నంబర్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు పాల్వాయి ఎల్లమ్మ, భూపతి వెంకటేశ్వర్లు, శ్రీను, కృష్ణ భూలక్ష్మి, రమేశ్, వెంకన్న, ప్రసాద్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

కురవి(సీరోలు), డిసెంబర్ 26: సీరోలు మండలం చింతపల్లి గ్రామానికి చెందిన గంధసిరి లచ్చమ్మ కిడ్నీ సమస్యతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆమె మృతదేహం వద్ద నివాళులర్పించారు. లచ్చమ్మకు ముగ్గురు కొడుకులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, కురవి మాజీ వైస్ ఎంపీపీ దొంగలి నర్సయ్య, మామిళ్ల వెంకన్న, బికోజీనాయక్, శ్రీశైలం, ఎర్ర బాలాజీ పాల్గొన్నారు.

టోకెన్ సమ్మెను జయప్రదం చేయండి

తొర్రూరు, డిసెంబర్ 26 : తెలంగాణ వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో 27, 28 తేదీల్లో తలపెట్టిన టోకెన్ సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్(టీయూసీఐ అనుబంధం హెచ్-106) జిల్లా అధ్యక్షుడు పాడియ బీకు అన్నారు. గురువారం తొర్రూరులోని టీయూసీఐ కార్యాలయంలో జరిగిన తొర్రూరు మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 60వేల మంది జీపీ కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు ఇస్తూ పీఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షుడు గుండాల సోమనరసయ్య, నాయకులు యాకయ్య, శివ, రవీందర్, బాలు, మహేశ్, మురళి పాల్గొన్నారు.

కమ్యూనిస్టుల పోరాటంతోనే

సమస్యల పరిష్కారం..

ఘనంగా సీపీఐ ఆవిర్భావ వేడుకలు

తొర్రూరు, డిసెంబర్ 26 : కమ్యూనిస్టుల పోరాటంతో ప్రజా సమస్యలు పరిష్కారమవుతున్నాయని సీపీఐ జిల్లా నాయకుడు విజయ సారధి అన్నారు. గురువారం తొర్రూరు పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీపీఐ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు విశ్వేశ్వరరావు, మండల కార్యదర్శి మహేందర్, సహాయ కార్యదర్శి కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

మహబూబాబాద్ రూరల్ : ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతర పోరాటం చేస్తుందని పార్టీ జిల్లా కార్యదర్శి విజయ్‌సారధి అన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెల్లదొరలకు వ్యతిరేకంగా పోరాటం చేసి తరిమికొట్టిన చరిత్ర సీపీఐ పార్టీకి ఉందన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ నుంచి విముక్తి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలోనూ నిజాం నవాబును ఎదిరించి పోరాడినట్లు తెలిపారు. స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామన్నారు. కార్యక్రమంలో పెరుగు కుమార్, నవీన్, వెంకన్న, రమేశ్, శ్రావణ్ పాల్గొన్నారు.

శ్రామికులకు అండగా సీపీఐ

కేసముద్రం : కార్మికులు, శ్రామికులు, పేదలకు సీపీఐ అండగా ఉంటుందని ఆ పార్టీ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్ అన్నారు. సీపీఐ శతజయంతి ఉత్సవాల సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు మంద భాస్కర్, సాయిచరణ్, ఉపేందర్, లక్ష్మీనారాయణ, మడత నారాయణ, దాసరి సాయిలు, ఇమామ్ అలీ పాల్గొన్నారు.

కురవిలో..

కురవి, డిసెంబర్ 26 : కురవి మండలం బలపాల గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకుడు వెంకటనారాయణ కేక్ కట్ చేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నెల్లూరి నాగేశ్వరరావు పార్టీ పతాకాన్ని ఎగరేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రవి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, పాపయ్య, వీరన్న, సతీశ్, లచ్చిరాం, మంగీలాల్, భాస్కర్ పాల్గొన్నారు.

గార్లలో..

గార్ల: సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కార్యదర్శి జంపాల వెంకన్న పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పోతుల నరసింహారావు, రాగం రమేశ్, జనార్దన్, భాగం లోకేశ్, నాగరాజు, నాగేశ్, సక్రు, భిక్షం, సరిత, వెంకన్న పాల్గొన్నారు.

నెల్లికుదురులో..

నెల్లికుదురు : మండల కేంద్రంలో గురువారం సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల కార్యదర్శి బైస స్వామి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చీకటి సోమయ్య, చిర్ర వెంకటేశ్వర్లు, వెంకట్ రెడ్డి, సత్యనారాయణ, నాగన్న, శ్యామల్, రాజేశ్, పద్మ, సుధాకర్‌రెడ్డి, శ్రీరామ్ పాల్గొన్నారు.

మరిపెడలో..

మరిపెడ: ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటమే సీపీఐ లక్ష్యమని మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా జెండాను ఎగరేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఎండీ అబ్దుల్‌రషీద్, వీరేందర్, లింగయ్య, రాములు, యాకన్న పాల్గొన్నారు.

విలీన సభను జయప్రదం చేయాలి

డోర్నకల్, డిసెంబర్26 : హైదరాబాద్‌లో ఈ నెల 28న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే న్యూడెమోక్రసీ పార్టీ విలీన సభను జయప్రదం చేయాలని మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి హలావత్ లింగన్న కోరారు. గురువారం వెన్నారం గ్రామంలో విలీన సభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల నాయకులు నున్న ఉపేందర్, సత్యం, చిన్నం వెంకన్న, నాగబండి శంకర్‌రావు, భాస్కర్, మల్లయ్య, పూర్ణయ్య, కృష్ణయ్య, వెంకటేశ్ పాల్గొన్నారు.

నెల్లికుదురులో..

నెల్లికుదురు : హైదరాబాద్‌లో ఈ నెల 28న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే న్యూడెమోక్రసీ పార్టీల విలీన సభకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న కోరారు. ఈ మేరకు గురువారం మండలకేంద్రంలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు.కార్యక్రమంలో నాయకులు ఇరుగు నాగన్న, యాకన్న, నక్క యాకన్న, యుగేంధర్ అనిల్, రమేశ్, వీరన్న పాల్గొన్నారు.

దంతాలపల్లిలో..

దంతాలపల్లి, డిసెంబర్ 26: సీపీఐ ఎంఎల్, న్యూడెమోక్రసీ పార్టీల విలీనసభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో విలీన సభ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు యాకన్న, నాగన్న, మనోజ్, వెంకన్న, మల్లేష్, మురళి పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే

మరిపెడ : ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలపై ఐద్వా మహిళా సంఘం గురువారం పురపాలక సంఘం పరిధిలో ఇంటింటి సర్వే నిర్వహించింది. సంఘం జిల్లా అధ్యక్షురాలు కవిత మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్యారెంటీను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు శ్రీదేవి, రాజమ్మ, ఎల్లమ్మ, వెంకటమ్మ, అరుణ పాల్గొన్నారు.

ఫిబ్రవరి 28న రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 26